## ఆమె - నేను.

(నారపరెడ్డి రామిరెడ్డి గారు.)

ప్రకృతి సామ్రాజ్యమునకెల్ల ప్రభుడనగుచు
మరియు కర్షక సార్వభౌముడను నేను
నాహృదయ రాజ్యమున కధినాయకియయి
రాజ్ఞి పదమును గొన్నట్టి రమణియామె॥

౨

ప్రకృతి మాకిచ్చు దివ్యసంపదలనెల్ల
ఒక్కచోజేర్చి యామెకే నొప్పగింతు
భృత్యులకునెల్ల పంచితానే మిగుల్చు
ఆమెమాకనుభవ భోగ్యమైనయంత॥

౩

లీలగా రసరాజ్యము లేలునట్టి
రమ్యకళల వెలుగు కవిరాజ నేను
నవసుధా మధురములగు నాకయితల
రసములొలికించి పోషించు రాణియామె॥

౪

తీయతేనియ యూటల తేటదేర్చి
అందమొలుకు గీతికల నేనామెకెత్తు
ఆమెకిన్నరీ కంఠాన ప్రేమలొలసి
మధురమార్దవ మంజుల మహిమమెఱయు॥

౫

వలపుతలపుల మనసెల్ల పులకరింప
మధువన ప్రాంగణంబున మసలునాకు
చిలుకపలుకుల కోకిల వలపుటెలుగు
పువ్వునవ్వుల స్వాగతము లిడునామె॥

౬

ప్రణయజగముల వలగొన్న భావవీధి
గాలిమేడల గట్టిన కతలుమావి
మాయసృష్ట బలంబుల మహిమచేత
సిక్కముగ గట్టిమేడలై నిలిచిపోయె॥

(మధువనము.)

## కవితాప్రణయము.

(షేక్ దావూద్ సాహెబ్ గారు.)
(గతసంచిక తరువాయి)

౧

అనుచు పిరికి భావముల నల్లననే ప్రకటింప నాపె, ఆ
ననమున లేతనవ్వొలయ నం బరిహాసమొనర్చి కామినీ
జనహృదయాంతరాళవికచప్రణయార్ద్రమెఱుంగినట్టి, నీ
వును నిరసింప నింకెవని బోయి కవుంగిటం జేర్తునో కవీ?

౨

బయలుపడెం ద్వదీయ రసభావవిమర్శవిహారగీతికా
మయ రచనాపటుత్వము భ్రమంగలిగించుట వచ్చియుంటె, నా
వయసు ప్రయించుకొందనిక ప్రాప్తవియోగతనంచుం బల్కె దు
ర్ణయుని వరించు కామినిని, మనఃపథకాంతి నిరర్థకంబెగా

౩

ఓయీ! ప్రేమమనః ప్రశాన్త్య! కవియుద్యోగంబు భావాలలో
వ్రాయంబూనుటకాదు ధైర్యయుత కార్యప్రజ్ఞ జూపందగున్
నీయాకారము నీకవిత్వరుచిరాసీకంబు, నాజీవిత
వ్యాయామార్థము తన్క రించినది, హావ్యంబయ్యె నాప్రేమయున్

౪

వలచినవాడు పౌరుషమువాడని నమ్మికనుంగలించి, సొం
పులు ప్రకటింపనాతడె సఖుండనక వర్తినటన్న భావనా
బలము కృశించిపోయినది బాల్యము దాల్చిన బ్రహ్మచర్య ము
జ్జ్వలుని పెరుంగు ఖ్యాతివెడ సెందెను, కూలెమదీయ వాంఛయున్.

౫

అదిమదదృష్టలేఖయని యూవల పాద యమోహజాల, హృ
త్సదన నివాసనై మనిమొనర విరుమన్న కులమ్ము గోత్రమున్
వదలుటమేలె వేరొకని పైఘటియించుచు దృష్టినించు, నా
హృదయము వ్యాకులాగ్నిం బడ్రవేల్చెద వేటిక మాటిమాటికిన్

౬

వీరుల శౌర్యసారబల విస్రుతినే నుతిజేసి కొన్న విా
భారతియాజ్ఞమీాసట, వివాద పురస్కృతమంచునిన్నుం నే
తెరినవంత మాత్రవగం జెంది, దిగాలుపడంగనేల, ఈ
భారమెమెహ్యెనులేనిమెక భారతి సేవనొనర్పంగల్గుదే

౭

పిలచి కవుంగిలింపలను బిత్తరి, తానుకులమ్ము సాహితీ
బలమునుగోరునా! తెలుపగవా! కవి? ప్రేమమనఃప్రసక్తి నీ
తలంచినయట్టులే సతులతత్వములున్న ప్రియమ్మునున్న వా
గ్గలితమరంద మాధురిగలాడవు లౌకిక మింతనేర్వవే

౮

నావినికొంత రోషనుమనానం జెనంగొనవో లతాంగి! నా
భావమెఱుంగలేక వెతపాలయి నిష్ఠురమాడనేల, కాం
తావహానవ్య భావరసచాతురి నిన్ను గృతార్థుసేతుగా
నీ, వగ, వ్యాకృతిక బలము నేటికిం గూడనిదుర్బలుండనే

౯


పక్కని నవ్వియూపెమృదుభావనలం గదియించిపల్కె క్రొం
జొక్కని మాటలంగవిత చిత్తము దొంగిలు వన్నెకాడ! నే
నిక్కమెఱింగితిప్డు నవనీతము నీహృదయంబటంచునా
బక్కనిమేను కౌగిలిని బద్ధమొనర్చి వచించె నిట్టులన్.

౧౦

విజయ కవితావిహార హృద్వీధియందు
జ్ఞాన దేదీప్యమాన ప్రకాశమొండ
దోషతిమిర సమూహంబు దూరగలదె
భయమువల దింకనిర్మల ప్రణయసఖుండ?


ఆంధ్రదేశమందు నాడీపరీక్షయందు ప్రఖ్యాతియు, స్వర్ణపతక
బహుమానములను బడసిన

డాక్టర్. సి. ఏ. కె. చార్యగారి



ధాతుబల:—ఇంద్రియ పటుత్వమును, మంచి
ఉత్సాహశక్తిని కలిగించును.
6 ఔన్సుల సీసా రు 1-8-0.

తాపగళ:— సర్వ జ్వరములను త్వరలో కుదు
ర్చుటయందు అమూల్యమైనది.
80 మాత్రలుసీసా రు 1-4-0.

శూల గజకేసరి:—దీర్ఘములగు కడుపునొ
ప్పులచే కృషించువార
లకు త్వరలో ఆరోగ్యము
ను చేకూర్చునది.
80 మాత్రల సీసా రు 8-4-0.

డి. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసి,
చిలకపాడు, ముద్దులూరుపోస్టు, గుంటూరుజిల్లా.



"ప్రకటన"

నెల్లూరు పర్మనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు.

ఒక సంవత్సర పరిమితిగల ఫిక్సెడు డిపాజిట్లు ఫండుచందాదారుల వద్దనుంచి సం 1కి రు. 100 1కి రు. 3-8-0 లు వడ్డీనిచ్చుచున డిపాజిట్లు తీసుకొనబడును.

బి. ఆదిశేషయ్య
కార్యదర్శి.

## అధిక విస్తీర్ణమునకు శిస్తు హెచ్చించుట

ఎస్టేటుల్యాండు అక్టుక్రింద హైకోర్టుతీర్పు

మద్రాసు ఎస్టేటు ల్యాండు అక్టు క్రింద భూస్వామి ఎట్టి సందర్భములలో రయితు క్రిందనున్న భూమికి విస్తీర్ణమునుబట్టి హెచ్చుశిస్తు ఆగష్టు తే 26 ది వసూలు చేయవచ్చునో తెలుపుచు అధిక న్యాయమూర్తి వాడ్సువర్తుగారొక ముఖ్యమగు తీర్పు చెప్పిరి.

పశ్చిమ గోదావరిజిల్లా చించినాడ యెస్టేటు శకీవనుగారు రయితు పై యెస్టేటుల్యాండు అక్టు 77 వ సెక్షను ప్రకారము శిస్తుబాకీకి దావా తెచ్చుచు అధిక విస్తీర్ణమునుబట్టి లోగడ పట్టా క్రింద చెల్లించుచున్న దానికంటె అధికమొత్తమునకు దావావేసిరి. రయితు ఆక్షేపించుచు అర్జీ దాఖలు చేయగా, హెచ్చుశిస్తు వసూలుపర్చుటకు వుత్తర్వు కోరుచు సబు కలెక్టరుగారివద్ద 42 వ సెక్షనుక్రింద పిటీషను దాఖలుచేసిరి దావాయున్నూ, పిటీషనున్నూ కలిపి విచారించి నర్సాపురం సబుకలెక్టరుగారు దావా డిక్రీ చేసిరి అప్పీలుచేయగా పశ్చిమ గోదావరిజిల్లా జడ్జిగారు క్రిందికోర్టు తీర్పు ఖాయపరచిరి.

రెండవ అప్పీలులో న్యాయమూర్తి వాడ్సువర్తుగారు ముందుగా 42 వ సెక్షనుక్రింద హెచ్చుశిస్తు వసూలు చేయుటకు ఉత్తర్వు పొందనిచే హెచ్చుశిస్తుకు దావావేయుటకు వీలు లేదనియు, 42 వ సెక్షనుక్రింద ఉత్తర్వు పరిమిలా సంవత్సరములకు అన్వయించవలెనేగాని గతించిన సంవత్సరములకు అన్వయించజాలదనియు తీర్మానించుచు అప్పీలు అంగీకరించి క్రిందికోర్టు తీర్పులను సవరించిరి. ఐతే విషయము ముఖ్యమునగుటను అయినందున లెటర్సు పేటెంటు అప్పీలు చేసికొనుటకు అనుజ్ఞ యిచ్చిరి.

## గ్రామోద్యోగుల రక్షణ బిల్లు


ఎ. రామకృష్ణారెడ్డిగారు గ్రామోద్యోగుల రక్షణ బిల్లును మద్రాసు శాసనసభలో ప్రవేశపెట్టుటకు గవర్నర్ జనరలుగారు అనుమతి యిచ్చినారు. గ్రామములలో పంచాయితీ లేర్పడుట వలనను ఇతరస్థానిక సంస్థల పంచాయితీల యెన్నికలవలన నేర్పడు కక్షవిరోధముల మూలమున గ్రామోద్యోగులయునికి నానాటికి విషమావస్థకు వచ్చుచున్నదనియు కక్షలు చెప్పినట్లు చేయని గ్రామోద్యోగులు పీడింపబడుట తటస్థించుచున్నదనియు తమ ఉద్యోగ బాధ్యతలను గ్రామోద్యోగులు నిర్వహించుటలో ఆరోపింపబడిన నేరములకు క్రిమినల్ ప్రాసిక్యూషనునుండి వారిని రక్షించుటకయి యీ బిల్లు ఉద్దేశింపబడినదనియు రెడ్డిగారు తెలుపుచున్నారు.

## పర్లాకిమిడి వార్తలు


టపా యిబ్బంది:— ఇచ్చటనుండి చెన్నపట్నము పోవు జాబులు ఆ వైపునుండి వచ్చు జాబులు 24 గంటలు నౌపడాలో నిలిచిపోవుచున్నవి కారణము మా పర్లాకిమిడి బండీ రోడు మెయిల్లను చూడకయే వచ్చి పోవుచుండును చెన్నపట్నమునుండి కలకత్తావైభాగములకు జాబులందినట్లే మాయూరునాల్గు దినములకు జాబులందును, ఈఇబ్బంది తొలగించవలెనని అందరూ కోరుచున్నారు

సెటల్‌మెంటు విచారణలు

మా సెటిలుమెంటు ఆఫీసరు ప్రతిగ్రామము విచారించి రూపాయికి రూపాయి హెచ్చుశిస్తు వేయుచునేయున్నారు. ఎట్టివాదనలు పనికిరాకున్నవి. శ్రీకన్నేపల్లి సత్యనారాయణగారు వేయివిధముల ప్రయాసపడుచున్నారు. లాభము లేకున్నది. సిస్తులు హెచ్చువేయుచునే యున్నారు. జిల్లాకోర్టు ప్లీడర్లు వచ్చి రైతులవైపు వాదించుచున్నారు. ఫలితము కానరాదు.


### నమ్మకమైన నగల వర్తకులు



గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. శెవిని ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. వెలకట్టెల కమ్మలతో నగలు తయారు చేసియివ్వబడును.







## ది స్టార్ ఆఫ్ ఇండియా

### ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, శంబుదాసువీధి, మదరాసు

### అభివృద్ధి

| | | |
|---|---|---|
| చేసిన వ్యాపారము | రు. | 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, | 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, | 2,00,000 |
| గవర్నమెంటు హామీదాలపెట్టుబడి | ,, | 95,000 |
| చెల్లించిన క్లెయిములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, | 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించియున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,

మేనేజింగు ఏజంటు.



## నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

ఫిక్సెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకృతము వక సంవత్సరపు డిపాజిట్లే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కోఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 28—6—35

కె. కృష్ణరావు, కార్యదర్శి.



పండిత డి. గోపాలాచార్యులువారి

# జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతను, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృత మొక్కటే శరణ్యము. అది అతి శీఘ్రముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జఠరత్వమును తిరుగ కలుగజేసి, మానసికోల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులలో దొరకును. పెద్దసీసా రు 3-4-0. చిన్నసీసా రు 1-12-0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోస్టు బాక్సు నెం 287, మద్రాసు.

## బహిరంగలేఖ

నెల్లూరుజిల్లా పామూరు ఫిర్కా-డిస్ట్రిక్టు బోర్డు మెంబరుగారికి.

అయ్యా,

మిమ్ములను, వాక్చాతుర్యులనియు, అనంతల కార్య సాధన నిపుణులనియు, ప్రజాశ్రేయాను కూలురనియు, ప్రజానురాగమే తమకు లక్ష్యమనియు గుర్తెరిగి మెంబరుగా ఎన్నుకొంటిమి. కాని మేము తలచినట్లు మీరు రాజకీయపారంగతులయ్యు కార్యశూన్యులగుటవల్ల మాపని ఎండమావుల చూచి నీరని భ్రమసిన చందమాయెను. బోర్డు సభలందు తాము ఒకసారైనను నోటార మాట్లాడినట్లు కాన్పించుటలేదు. చింతలదేవినుండి పామూరువరకు ప్రాజెక్టు రైతుల సౌకర్యార్థము రోడ్డు నిర్మించు విషయము చాల ప్రాతదైనను తమరు దానినిగురించి యొకసారైనను బోర్డువారికి విన్నవించుకొనినట్లు తోచదు. నీటికొఱకు తోడుదారి వసతులుకూడా లేనందున ఎన్నిభూములు బీడుగానున్నవో తమకు తెలిసిన విషయమే కదా! కావున రోడ్డుయొక్క ముఖ్యావసరమును నొక్కి చెప్పుటకు ఏల సాహసింపరు! తమ సర్కిలులోపలనుండు గ్రాంటుబడులన్నియు యూటకపుబడులే కాని విద్యాభివృద్ధికి తోడుపడునట్టివిగావని మీరు గ్రహించితిరా! ఎప్పుడైనను పల్లెలలో అడుగిడి చూచితిరా! బోర్డువారి పాఠశాలలు లేనిచో ఇతర మానేజిమెంటువారి యొక్కడ స్కూలుండవలయునో యెచ్చోట అనవసరమో గ్రహించి సిఫార్సులు చేయుటకు సమకట్టితిరా? జనాభా జాస్తిగాయున్న గ్రామములలో బడులు లేవు, తక్కువగాయున్నచోట యున్నవి. అవామికి గ్రాంటు పాఠశాలలున్నవని ఎక్కువజనాభాగలచోట బోర్డువారి పాఠశాలలు పెట్టినను, వారు విద్యగఱపకను గ్రామవాసులు పడు కష్టములు మీరు విచారించి నివారించుటకు కొరకూరిదైన తలపెట్టితిరి. వైద్య సహాయము పొత్తుగా యీ ప్రాంతమునలేదని తెలుసును. పామూరులో మాత్రము ఆసుపత్రికలదు చుట్టు 20 మైళ్లకు యిది కేంద్రముగాయున్నది. పెదయిర్లపాడు సమీపములో నొక డిస్పెన్సరీఅయిన లేనందున గ్రామములలో పడుకష్టములు మీరు విచారించి ఆదరించ సమకట్టకుండుటకు కారణమేమి? పెదయిర్లపాడు గుంటుపల్లె తూమాటివారిపాలెం, గ్రామముల ప్రాంతమున యొక డిస్పెన్సరీ పెట్టుటకు కృషిచేయుటకు పాడిగాదని తలచెదము. మరియు బొట్లగూడూరు దగ్గరనుండి పెదయిర్లపాడు మీదుగా నొకరోడును అలవలపాటి వరకువేసిన ప్రజలకు యెంతయుపయోగమో మీరు పరికించవలయును. మోపాటి ప్రాజెక్టుక్రింద భూముల వ్యవసాయము యీ ప్రాంతము వారు చేయుచున్నారు. వారికి రాకపోకలకు చాల సౌకర్యములు లేక తంటాలుపడుచున్నారని మీకు విదితమే! అట్టిదతి ఒకసారైనను యీసంగతి బోర్డువారికి విన్నవించకూడదా. మానాయకులుగానున్నవారు. గొప్పవారి నాశ్రయించి తమ్ముతమ స్వలాభాపేక్షితులుగ మీరుండుటే మమ్ముల నెవ్వరి నాశ్రయించమంటారో యీసారికి సెలవివ్వండి మాసౌకర్యార్థము. లేక తమరు ప్రజోపకార్యములు చేయుటయు నిర్వహింపకూడదని దీక్షవహించి మౌన నిద్రయందున్నారా? యీదీక్ష ఎప్పటితో అంత్యమగునో తెలుపగలరా? మరి ఓటర్లకు అగ్రహ పరవశత్వము చెందక మన్నించి ప్రత్యుత్తరము నిచ్చెదరుగాక!

—ఫిర్కా ఓటరు.

### బంగారు ఎగుమతి.

ఆగష్టు 31 తేదితో అంత్యమగువారమునందు భారతదేశమునుంచి రు. 1,41,69,959 ల విలువగల బంగారము విలాయితు, అమెరికా ఖండము నకు ఎగుమతి యయ్యెను.

### హత్యా నేరములు.

1934 లో 1105 హత్యలు జరిగెను. 1933 లో 1088 వుండెను.

### మోటారుబండ్లు.

1933 అంత్యమున 16154 మోటారుబండ్లు చెన్నరాష్ట్రమున నుండెను. 1934 లో అధికమైనవి 1824.


## చల్లిసంహారిణి

చల్దులు, కీళ్లనొప్పులు, గనేరియా భగరంధ్రములు (లూటీలు,) కుష్టువ్యాధులు తప్పక గుణమిచ్చును. ఇంజక్షను అవసరము.

40 రోజుల మందు రు 5—0—0

20 రోజుల మందు రు 3—0—0

టి. వేణుగోపాలయ్య,


చల్లి సంహారిణి డిపో,

యం. వి. అగ్రహారం.

నెల్లూరు.



## 1935 ఫోర్డు V. 8 కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో నడుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

పూర్తి వివరములకు నెల్లూరు ఏజెంట్లు,

ఏ. రాఘవయ్య అండ్ సన్స్,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



మదన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా వారి రాణి - ప్రమీల త్వరలో వచ్చుచున్నది.

తేది ఎదురుచూడుడు !! త్వరలో తప్పక ప్రదర్శింపబడును. తేది ఎదురుచూడుడు !!

# ది న్యూ టాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులొలుకు క్రొత్తహాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషను వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం



**SATI-ANASUYA**

## సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు!!

తుంగల చలపతిరావు

యస్. పి. లక్ష్మణస్వామి

యం. గోపాలరావు.

యస్. కృష్ణమాచారి.

మిస్. డి. కోటిరత్నం

డి. లీలాకుమారి.

డి. వెంకుబాయి.

రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము ! హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు!

టి. బాబురావు, మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu - ZaminRyot Press, Gandhi Chowk, Nellore.